www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 24 ఏప్రిల్ 2023



మామిడికాయ @4 కేజీలు

ప్రజాశక్తి-కొత్తపేట

ఒక రైతుకు చెందిన కొబ్బరితోటలో ఉన్న మామిడి చెట్టుకు కాసిన మామిడికాయ సుమారు నాలుగు కేజీలపై బడి ఉంది. బిళ్లకుర్రు శివారు డేగల వారి పాలెంలో రైతు డేగల నిరంజన్ కుమార్ కొబ్బరి తోటలో ఉన్న మామిడి చెట్టు నాలుగేళ్ల నుంచి కాయలు కాస్తున్నాయి కానీ ఈ ఏడాది సుమారు నాలుగు కేజీలు పైబడి ఉంది. నిరంజన్ కుమార్ నాలుగేళ్ల నుండి కాయలు కాస్తు న్నా యి.పేరు ఎవరూ చెప్పలేకపోవడంతో కొబ్బరిబొండం గా నామకరణ చేశాము.


మామిడికాయతో నిరంజన్

అకాల వర్షంతో అవస్థలు

- నేలకొరిగిన వరి, తడిచిన ధాన్యం రాశులు
- దెబ్బతిన్న కూరగాయల తోటలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఆదివారం తెల్లవారుజాయున కురిసిన అకాల వర్షం విధ్వంసం సృష్టించింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం కలిగింది. పలుచోట్ల కూరగాయల తోటలు నేలకొరిగాయి. ధాన్యం రాశులు తడిచిముద్దయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

అమలాపురం జిల్లాలో ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ధాన్యం రాశులు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టి అమ్ముదాం అంటే ప్రభుత్వ నిబంధనలు అడ్డంకిగా మారాయి. **కపిలేశ్వరపురం** ఈదురు గాలులు, అకాల వర్షంతో మండలంలోని పలు చోట్ల పంట చేలు నేల మట్టం కాగా, మరికొన్నిచోట్ల వరిపనులుతడిసి ముద్దయ్యాయి. **రామచంద్రపురం** రామచంద్రపురం నియోజక వర్గంలో పలుచోట్ల వ్యవసాయం దెబ్బతిని రైతులు నష్టాలకు గురయ్యారు. ఇటువంటిసమయంలో రైతులను ప్రభుత్వమే ఆదుకోవలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. **ఆలమూరు** ఆదివారం కురిసిన అకాల వర్షంతో రైతులు కుదేలయ్యారు. కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.ముక్కంటి స్థానిక తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎఒ లక్ష్మీ లావణ్య లతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ అకాల వర్షం వల్ల జరిగిన నష్టంపై నివేదిక సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. **మండపేట** మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి రైతులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. గాలికి వరి నేలకొరిగింది. పలు ప్రాంతాల్లో ఆరబెట్టుకున్న ధాన్యం తడిచిపోవడంతో ధాన్యాన్ని ఆరబెట్టుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. **ఆత్రేయపురం** భారీ వర్షానికి ధాన్యపు రాశులు తడిసి ముద్దయ్యాయి కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటి, తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్ తో కలిసి తడిసిన ధాన్యపు రాశులను పరిశీలించారు మండలంలోని గ్రామాలలో ఆదివారం కురిసినఅకాల వర్షాలకి తడిసిన ధాన్యం రాసులను జిల్లా వ్యవసాయ అధికారి కె నాగేశ్వరావు పరిశీలించారు. **ఉప్పలగుప్తం** వర్షానికి తడిచిన పంట పొలాలను తహశీల్దార్ జె.వెంకటేశ్వరి వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. **అంబాజీపేట** మండల పరిదిలోని అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను తహశీల్దార్ మంగాతయారు తదితర అధికారులు ఆదివారం పరిశీలించారు. **కాట్రేనికోన** అకాలవర్షానికి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. పల్లంకుర్రులో ఆటో పై కొబ్బరి చెట్టు పడి ఆటో ధ్వంసం అయ్యింది.


రోళ్లపాలెంలో తడిచిన ధాన్యం రాశులను పరిశీలిస్తున్న అమలాపురం ఆర్‌డిఒ


ఏడిద కొత్తూరులో నేలకొరిగిన దొండ పాదులు

కోతలు వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి- రామచంద్రపురం

అకాల వర్షాల వల్ల రైతులు వరికోతలు వాయిదా వేసుకోవాలని రామచంద్రపురం ఆర్‌డి సింధు రైతులకు విజ్ఞప్తి చేశారు. రామచంద్రపురం మండలలోగల ఉట్రిమిల్లి గ్రామంలోను, కె. గంగవరం మండలంలోని కుందూరు గ్రామాలలో ఆదివారం భారీ వర్షం వల్ల తడిసిన ధాన్యం రాశులను ఆమె పరిశీలించారు. **మండపేట** రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతులు తాత్కాలికంగా వరి కోతలను వాయిదా వేసుకోవాలని రాయవరం మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ అన్నారు.

అప్పులు చేసి పెట్టుబడి పెట్టా

నాకున్న 1.5 ఎకరాల్లో అప్పు తెచ్చి వరి సాగు చేశాను. మొత్తం రూ.75వేలు పై చిలుకు పెట్టుబడి అయింది. ఇప్పటికే కోత పూర్తయింది. ఆదివారం కురిసిన భారీ వర్షానికి చేనంత నీట మునిగింది. వరి పనలు నీటిలో తేలాడుతున్నాయి. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకుకోవాలని.

- జంపన వెంకట సుబ్బరాజు, రైతు, వన్నె చింతలపూడి

నివేదిక కల్టెకర్‌కు అందజేస్తాం

అకాల వర్షాలు వల్ల దెబ్బతిన్న పంటలపై అధికారులు ద్వారా నివేదికను కలెక్టర్ హిమాన్ష శుక్లాకు అందిస్తాం. రాజోలు మండలం కూనవరం, మండల కేంద్రం మామిడికుదురు అమలాపురం మండలం రోళ్లపాలెం గ్రామల్లో పర్యటించాం. వాతావరణ పరిస్థితుల పై రైతులకు సమాచారం ఇచ్చారు.

- వసంత రాయుడు, ఆర్‌డిఒ,అమలాపురం


కాట్రేనికోన మండలంలో తడిచిన వరి పనలు


వెదురు మూడి వద్ద వర్షానికి పడిపోయిన వరి చేలు


తడిచిన ధాన్యం బస్తాలు

వసంత్‌కుమార్ మరణం తీరని లోటు

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా ఉద్యమ నేత, కెవిపిఎస్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి, పచ్చిమాల వసంత్‌కుమార్ ప్రజా సంఘాల్లో నాయకుడిగా పని చేశారనీ ఆయన మరణం తీరని లోటని పలు రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. వసంత్‌కుమార్ కుటుంబ సభ్యులను ఆదివారం పలువురు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలి పోరాటాల్లో వసంత్‌కుమార్ చురుకుగా వ్యవహరించారనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కల్వకొలను తాతాజీ, జిల్లా సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ సత్తిబాబు, దళిత నాయకులు మడికి శ్రీరాములు వైసిపి రైతు విభాగం నాయకులు జున్నూరి వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు, దళిత బహుజన ప్రజాసంఘాల తదితరులు పాల్గొన్నారు.


వసంత్‌కుమార్ చిత్రపటం వద్ద నివాళులు


ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ముమ్మిడివరం ఎంఎల్‌ఎ సతీష్ కుమార్

ఎంఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిపూడి శివనారాయణ, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహిం చారు. తాళ్లరేవు మండలం పత్తిగొందిలోని కుడిపూడి నివాసం నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య శివన్నారాయణ ర్యాలీగా ముమ్మిడివరం శివారు మహిపాల చెరువు వద్ద ఉన్న కల్యాణ మండపానికి చేరుకున్నారు. అంతకు ముందు యానాం మాజీ మంత్రి ప్రస్తుత పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, మంత్రి చెల్లిబోయిన వేణు గోపాల కృష్ణ కుడిపూడి నివాసానికి చేరుకుని ఆయనను అభినందించారు. ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ లతో ప్రమాణం స్వీకారం చేయించారు. తనకు అవకాశం కల్పించిన సిఎం జగన్, ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ లకు ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో రాజ్య సభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, పి.గన్న వరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు, తాళ్లరేవు ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్, భూపతి రాజు, నల్ల నర సింహమూర్తి, బుల్లి రాజు, కాశీ లక్ష్మణస్వామి, టిల్లపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న ఎస్‌ఐ నాయక్

వివేకానంద యోగా ఆశ్రమ విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక అమలాపురం ఏరియా ఆస్పత్రిలో ఆదివారం స్వామి వివేకానంద యోగా ఆశ్రమం గురువు డాక్టర్ యోగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమలాపురం స్థానిక ఏరియా ఆసుపత్రిలో పలువురికి రక్తదానం నిర్వహించారు. గర్భిణులు, రక్తహీనతతో బాధపడుతున్న పలువురు మహిళలకు యోగా ఆశ్రమం విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయుర్వేదం ఫిజియోథెరపి డాక్టర్ యోగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం పలు సేవే కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. వీరికి అల్లవరం ఎస్‌ఐ ఎల్.శ్రీనివాస్ నాయక్ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎస్‌ఐ నాయక్ కుడా రక్త దానం చేశారు. కార్యక్రమంలో యోగా ఆశ్రమం విద్యార్థులు వాకాడ ఉమా, వాకాడ శ్యామ్, నల్ల నాని, కాండ్రేగుల దిలీప్, పైండ విఘ్నేష్, పోచనపెద్ది శ్రీకాంత్, నార్ని మౌళి, సత్తి విమల్, యాళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఛార్జీల పెంపు మన బాధ్యత కద్సార్..!!

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్

ప్రజాశక్తి-రామచంద్రపురం

అంబేద్కర్ ఆశయాన్ని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో మీ పిల్లలందరినీ చదివించాలని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. ఆయన ఎంఎల్‌సిగా ఎంపికైన సందర్భంగా కూళ్ల గ్రామంలో పలివెల శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భ:గా ఇజ్రాయేల్ మాట్లాడుతూ పార్టీకి సేవలు చేసిన వారందరికీ సిఎం జగన్ గుర్తింపుని ఇచ్చారని అన్నారు. విధాన సభలో 75 ఏళ్ల లో మొట్టమొదటిసారిగా దళితుల్ని ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యువత చదువుపై దష్టి పెట్టి ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. అంతకుముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి, జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ చొప్పెల్ల జ్యోతి బాబు, మాజీ సర్పంచ్ పెంకె గోవిందరాజు, పలివెల శ్రీనివాస్, బాలాజీ, పి.సత్య నారాయణ, కె.సుబ్రహ్మణ్యం, కూళ్ల ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

అనారోగ్యానికి గురైన కుటుంబానికి రూ.10 వేలు యువ శెట్టిబలిజి సంఘ సభ్యులు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు మండల పరిధిలోని మందపల్లి గ్రామానికి చెందిన కొంబత్తుల భవాని ఇరవై రోజుల క్రితం పక్షవాతానికి గురైంది.ఆమెకు మూడు సంవత్సరాల కుమారుడు.. ఆ బాలుడు పుట్టుకతోను మూగ.చిన్న వయస్సులోనే ఆమె అనార్యోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఆమె వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారనే విషయం తెలుసుకున్న మండల యువ శెట్టిబలిజ సంఘం వారు ఆమె వైద్య చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం ఆదివారం అందించారు. దాతలు సాయం అందించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, సెక్రెటరీ శీలం కొండబాబు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థ సారథి, ట్రెజరరీ మామిడిశెట్టి బాలాజీ, జాయింట్ సెక్రటరీ కడలి భీమా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముషిని వెంకట రమణ, దంగేటి సాయి , కముజు శ్రీను, కుడిపూడి గణపతి, వాసంశెట్టి శ్రీనివాస్, ముషిని శ్రీరామ చంద్రమూర్తి పాల్గొన్నారు.


సాయం అందిస్తున్న శెట్టిబలిజ యువజన సంఘ సభ్యులు

అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసరాల అందజేత

ప్రజాశక్తి - పి.గన్నవరం

ముంగండలో తాటాకిళ్లు దగ్ధమై నిరాశ్రయులైన చప్పిడి వెంకటరత్నం కుటుంబాన్ని పి.గన్నవరం ఎంపిపి అంబటి భూలక్ష్మి ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యాన్ని ఎంపిపి అందజేశారు. ప్రమాద నష్టాన్ని పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబాన్ని ఆమె ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పెచ్చెట్టి వెర్రియ్య, నేలపూడి దుర్గారావు, బొడ్డు సతీష్, వాసంశెట్టి కుమార్, ముక్కామల సూరిబాబు, ముక్కామల కృష్ణప్ప, సరేళ్ళ గణపతి, తదితరులు పాల్గొన్నారు.


నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎంపిపి

నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన ఈనెల 24 వ తేదీ సోమవారం కార్యక్రమాలు యథావిధిగా నిర్వహిస్తారని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో స్పందన హాల్లో జిల్లాస్థాయిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్జీదారుల నుంచి విజ్ఞాపనలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా డివిజన్, మండల కార్యాలయాల్లోనూ స్పందన కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో మాత్రం మధ్యాహ్నం మూడు గంటలు నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి-యంంత్రాంగం

జిల్లాలోని పలుదేవాలయాల్లో ఆదివారం దాతలు నిత్యాన్నదానానికి విరాళాలు అందజేశారు. వివరాలుఇ వి..

ఆత్రేయపురం వాడపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదాన నిర్వహించేందుకునిత్య అన్నదాన పథకానికి పలువరు దాతలు విరాళాలు అందజేశారు. ఆదివారం హైదరాబాద్ కు చెందిన యాళ్ల వెంకయ్య నాయుడు కుసుమ కుమారి దంపతులు రూ.1 లక్ష, ఆలమూరుకు చెందిన పి.సత్యనారాయణమూర్తి రూ.10 వేలు, గుంటూరుకు చెందిన కె.నాగేశ్వరరావు పద్మావతి దంపతులు రూ.25 వేలు, కడియంకు చెందిన కె.వెంకటేశ్వర్లు భాగ్యలక్ష్మి దంపతులు రూ. 10,116 ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజులకు అందజేశారు.

అయినవిల్లి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నిత్యాన్నదాన నిధికి ఆదివారం విరాళం అందజేశారు. రామచంద్రపురం మండలం వేగాయమ్మ పేటకు చెందిన గారపాటి వీర దుర్గ సాయి పూర్ణ సాత్విక్ కుటుంబ సభ్యులు రూ.1,90,000 విరాళాన్ని అందజేశారని ఇఒ సతీష్‌రాజు తెలిపారు. దాతలు ముందుగా స్వామి వారిని దర్శించుకుని పూజలుచేశారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహూకరిచారు.


అయినవిల్లిలో దాతలకుచిత్రపటం అందిస్తున్నదృశ్యం

భక్తవత్సలనాయుడు సేవలు చిరస్మరణీయం

విఆర్‌ఒల సంఘ నాయకులు

ప్రజాశక్తి-రామచంద్రపురం


విఆర్‌ఒల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భక్తవత్సలనాయుడు సేవలు చిరస్మరణీయమని ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ అన్నారు. భక్తవత్సలనాయుడు ద్వితీయ వర్ధం తిని రామచంద్రపురం మండలం విఅర్‌ఒలు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. తహ శీల్దార్ కార్యాలయం వద్ద ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా భక్తవత్సలనాయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాలను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సంఘంగా ఐక్యం చేసి, ప్రభుత్వానికి రెవెన్యూ శాఖలోని సమస్యలు తెలియచేసిన నాయకుడు భక్తవత్సలనాయుడు అని అన్నారు. రికార్డు అసిస్టెంట్ స్కేలు నుంచి జూనియర్ అసిస్టెంట్ స్కేల్ సాధించిన ఘనత ఆయనేదేనని కొనియాడారు. సంఘాలు ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించు కోగలమన్నారు. కార్యక్రమంలో రామ చంద్రపురం డివిజన్ ప్రధాన కార్యదర్శి డి.కష్ట సాయి, మాజీ కార్యదర్శి పెంకే సత్యనారాయణ, రామచంద్రపురం మండల అధ్యక్షులు పంపన విష్ణు మూర్తి, కోశాధికారి జుత్తుక మాధవ స్వామి, నాయకులు శ్రీనివాసరావు, సూరిబాబు తదితరులు పాల్గున్నారు.


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కాపు సంక్షేమ సేన సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర కాపు సంక్షేమ సేన వ్యవ స్థాపక అధ్యక్షులు చేగొండి హరి రామజోగయ్య సూచనలు మేరకు అమలాపురం అసెంబ్లీ అధ్యక్షులు కనకాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన అమలాపురం లో కాపు సంక్షేమ సేన సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ కమిటీ చైర్మన్ బసవ చిన్నబాబు అమలాపురం జనసేన నాయకులు నల్లా శ్రీధర్ పాల్గొన్నారు. బసవ చినబాబు మాట్లాడుతూ కాపు సంక్షేమ సేనలో ఉన్న నాయకులు గ్రామాల్లో మండలాల్లో నియోజవర్గం మీద చేయవలసిన పనులు చర్చించారు. కార్యక్రమంలో కాపు సంక్షేమ శాఖ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మేడిద శంకరం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆక్వా సేన అధ్యక్షులు రంకిరెడ్డి అబ్బులు, కాపు సంక్షేమ సేన యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ చేగొండి నాని, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోనం గణేష్, అమలాపురం పార్లమెంట్ అధ్యక్షులు సుంకర బ్రహ్మయ్య, జిల్లా కాపు సంక్షేమ శాఖ అధ్యక్షులు తిక్క శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.


పాల్గొన్న నాయకులు

పుస్తక పఠనంతో ఉన్నత శిఖరాలకు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

విద్యార్థులు లక్ష్య సాధనలో పుస్తకం వజ్రాయుధం లాంటిదని పుస్తక పఠనం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మనస్తత్వ వేత్త శ్యామ్ జాదూగర్ అన్నారు మండలంలోని ర్యాలి గ్రామంలో స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు నిర్వహించారు వివిధ పుస్తకాలో కూడిన అను పుస్తక భాండారాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు, యువకులకు వివిధ పోటీపరీక్షలకు, ఉద్యోగ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచామని వీటిని ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 8గంటల వరకూ వినియోగించు కోవచ్చునని అన్నారు. ఇప్పటికే సంచార గ్రంథాలయం ద్వారా పేద చిన్నారు ల ఇంటి వద్దకే పుస్తకాలను తీసుకొని వెళ్లమని ఆయన తెలిపారు.


ఫ్యూజ్ వైర్లు

ప్రమాదభరితంగా ఫ్యూజ్ వైర్లు

ప్రజాశక్తి-మండపేట

మెర్నిపాడులో బిసి కాలనీలో ఫ్యూజ్ వైర్లు ఎటువంటి రక్షణ వలయం లేకుండా ప్రమాదభరితంగా ఉన్నాయి. వైర్లు ఉన్న విద్యుత్ స్తంభం చెంతనే కుళాయి కూడా ఉంది. ప్రమాదాలు చోటు చేసుకోక ముందే చేతికి అందేంత ఎత్తులో ఉన్న ఈ వైర్లకు రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

శివల గ్రామంలో అన్నదానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

బసవేశ్వర స్వామి జయంతిని పురస్కరించుకొని శివలలో ఆదివారం 1500 మందికి అన్నదానం చేశారు. కర్నొధ్భవ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామోత్సవం, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగిన వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - పెరవలి

పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఖండవల్లి గ్రామానికి చెందిన ఆకుల సూర్యనారాయణ (62) ఆదివారం మరణించాడు. ఆయనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో పురుగుమందు తాగాడు. కుటుంబ సభ్యులుతణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎం.సూర్యభాగవాన్ తెలిపారు.

పేకాడుతున్న ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని జి.మేడపాడులో దండమ్మ తల్లి ఆలయం సమీపంలో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.42,600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సామర్లకోట సిఐ కె.దుర్గాప్రసాద్ ఆదివారం రాత్రి తెలిపారు.

మోదుగులమ్మ జాతర ప్రారంభం

తాళ్లపూడి : మూడు రోజులపాటు జరగనున్న తాళ్లపూడి గ్రామ దేవత మోదుగులమ్మ జాతర ఆదివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. బాణసంచా కాల్పులు, శక్తి వేషాలు ఆకట్టుకున్నాయి. గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పలువురు జాతరలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సర్పంచ్ నక్క వెంకటఅనురాధ, చిట్టిబాబు కుటుంబీకులు రూ.40 వేల విలువగల మంగళసూత్రాలను అమ్మవారికి అందించారు.

జలసిరితో సాగునీటి కష్టాలు చెల్లు

డ్వామా పీడీ రామ్‌గోపాల్





ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి పథకంతో రైతులకు సాగునీటి కష్టాల నుంచి ఊరట లభించనుందని డ్వామా పీడీ రాంగోపాల్ తెలిపారు. వైఎస్ఆర్ జలకళలో భాగంగా భూగర్భ జలాలు అందుబాటులో ఉన్న రైతుల పొలాల్లో ఉచితంగా ప్రభుత్వం ఈ పథకం ద్వారా బోర్లను వేస్తోంది. జిల్లాలో ఈ పథకం ఇప్పటికే కార్యరూపంలోకి వచ్చింది. బోర్ల డ్రిల్లింగ్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈ సందర్భంగా ప్రజాశక్తి డ్వామా పీడిని పలకరించింది. ఆయన తెలిపిన వివరాలు మాటల్లోనే....

జిల్లాలో ఎన్ని బోర్లు వేయాలని లక్ష్యంగా తీసుకున్నారు..

జిల్లావ్యాప్తంగా 3,125 బోర్లు వేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాము. బోర్లు అవసరమైన రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించాము. ఇప్పటివరకు ఆన్లైన్, సచివాలయాల ద్వారా 4,570 దరఖా స్తలు అందాయి. వచ్చిన వాటిలో 3,970 దరఖాస్తు లకు ఆమోదముద్ర లభించింది. ఆమోద ముద్ర వేసిన దరఖాస్తులను డ్వామా (జిల్లా నీటి యాజమాన్యం సంస్థ) ఎపిడి లాగిన్ అయింది. ఎపిడి జియాలజిస్టుల సర్వే కోసం పంపారు. 374 దరఖాస్తులను తిరస్కరించారు. మరో 336 వివిధ కారణాలతో పెండింగ్‌లో పెట్టారు. 1,628 దరఖాస్తులకు పరిపాలనా అనుమతులు లభించాయి.

ఎక్కడ పనులు ప్రారంభించారు. ఎంత ఖర్చు అవుతుంది..

జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో జలసిరి పనులను ప్రారంభించాము. అనపర్తి, జగ్గంపేట, రాజానగరం, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజక వర్గాల్లో పనులు ప్రారంభించాము. పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇప్పటి వరకూ 938 బోర్ల డ్రిల్లింగ్ పూర్తయింది. 693 బోర్ల డ్రిల్లింగ్ పురోగతిలో ఉన్నాయి. 52 బోర్లకు విద్యుత్ సదుపాయం కల్పించాము. 40 బోర్లకు మోటార్లు సైతం అమర్చాము. మిగిలిన వాటికి త్వరితగతిన పూర్తి చేసేందుకు కషి చేస్తున్నాము. ఒక్కో బోరుకు రూ.70 వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు అవుతుంది. మరింత మంది రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో వైఎస్సార్ జలకళ అమలులో ప్రభుత్వం ఉచితంగా బోర్లు వేసి రైతులకు సాగునీరు అందిస్తోంది.

ఈ పథకానికి ఎవరు అర్హులు.. నిబంధనలు ఏమిటి..

తొలుత ఐదెకరాల్లోపు మెట్ట, రెండున్నర ఎకరాల్లోపు మాగాణి ఉన్న చిన్న, సన్న కారు రైతులకే బోర్లు వేయాలని నిర్ణయం తీసుకున్నారు. సాగు విస్తీర్ణంతో సంబంధం లేకుండా వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతూ అర్హుడేనని తేల్చి చెప్పింది. సన్న, చిన్నకారు రైతులతో పాటు మధ్యతరగతి, పెద్ద రైతులకు సైతం లబ్ధి చేకూర్చాలని మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. భూగర్భ జలాలు అందుబాటులో ఉన్న ప్రతి రైతు పొలంలో ఉచితంగా బోరు వేసి సాగునీటికి భరోసా కల్పించాలని పథకంలో మార్పు చేసింది. చిన్న, సన్న కారు రైతులకు బోరుతో పాటు ఉచితంగా మోటారు కూడా అందజేయనున్నాము.

దరఖాస్తులు ఎలా చేసుకోవాలి..

సచివాలయాలలో వాలంటీర్ ద్వారా బోరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి, విఆర్ఒ దరఖాస్తును పరిశీలించి డ్వామా విభాగానికి పంపిస్తారు. హైడ్రో జియలాజికల్, జియో ఫిజికల్ సర్వే ద్వారా రైతుల భూమిలో ఎక్కడ వేయాలని శాస్త్రీయంగా నిర్ధారిస్తారు. ఈ సర్వే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది. ఒక వేళ బోరు వేసిన చోట నీరు పడకపోతే మరో చోట గుర్తించి బోరు వేస్తాము. అప్పటికే బోరు ఉన్న భూమిలో బోరు వేసేందుకు అవకాశం లేదు. రైతు భూమిలో బోరు ఉండి మరమ్మతులకు గురైతే మరో బోరువేస్తాము. ఎంత మేరకు బోరు తవ్వితే ఆ మేరకు కేసింగ్ పైపు కూడా ఉచితంగా అందజేస్తాం.

రైతులు బోర్లు వేసుకోవాలంటే ఎంత ఖర్చు అవుతుంది..

బోరు వేసుకోవాలంటే రూ. లక్ష ఖర్చు చేయాల్సి వస్తుంది. రెవెన్యూ, భూగర్భ జలశాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. రూ.లక్షల్లో ఖర్చు పెట్టినా కొన్నిసార్లు ఫెయిలవడం సాధారణంగా జరుగుతుంటుంది. దీంతో రైతులు ఆర్థికంగానూ, మానసికంగానూ ఇబ్బందులు ఎదుర్కొనేవారు. జియాలజిస్ట్ ఖర్చులు భరించలేక అవస్థలు పడేవారు. ఈ సమస్యలకు చెక్ పెడుతూ వైఎస్సార్ జలకళ పథకానికి శ్రీకారం చుట్టింది. ఎక్కడ బోరు చేసేది శాస్త్రీయంగా నిర్ణయించి బోర్లు అందుబాటులోకి తెస్తోంది.

యానాం వార్తలు



నివాళులర్పిస్తున్న అధికారులు, కుటుంబ సభ్యులు

ఘనంగా సావిత్రి శతజయంతి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ పాలన నుంచి యానాం విముక్తి కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధురాలు, తొలి మహిళా ఎంఎల్ఎ కామిశెట్టి సావిత్రి శతజయంతి వేడుకలు సమాచార శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆమె విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి, వ్యవసాయ శాఖ అధికారి గణేషన్, ఎస్‌పి రఘునాయిగన్, పొనుగుమట్ల విష్ణుమూర్తి తదితరులు పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం వద్ధులకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సావిత్రి కుటుంబ సభ్యులు సావిత్రి ఆండాల్, పైడికొండల రాజబాబు, సూర్య లక్ష్మి, వెలగ కోటీశ్వరి, చిక్కాల సావిత్రి, లక్ష్మి, సాధనాలు బాబు, చెక్కల అరుణ్ కుమార్, ఖండవల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో ధ్వంసమైన వాహనం

బారికేడ్లు లేక ప్రమాదాలు

ప్రజాశక్తి - యానాం

ప్రమాదమని తెలిసిన యానాం-కనకాలపేట గోదావరి ఏటిగట్టు రోడ్డుపై ఉన్న భారీ కేడ్లు పోలీసులు తీశాసారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటిగట్టు రహదారిపై వేగంగా వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. గతంలో ఏర్పాటు చేసిన బారికేడ్లను తిరిగి యథాస్థానంలో పెట్టాలని పోలీసులను స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేటలో కొలువైన పోలేరమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఆదివారం పోలేరమ్మ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ కోనంబట్ల శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన తిరణం మాచరరావు, ధరణి దంపతులచే అమ్మవారి మూలవిరాట్‌కు పంచామతాభిషేకం, సహస్ర కుంకుమార్చన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొని పూజలు చేశారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి ఇటీవల గ్రౌండ్ టెస్ట్‌లో ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు యానాం వద్ధాశ్రమం ద్వారా ఉచిత కోచింగ్ అందించనున్నట్లు ఓల్డ్ ఏజ్ హోమ్ వ్యవస్థాపకులు మల్లాడి కష్ణారావు తెలిపారు. ఈ మేరకు ఓల్డ్ ఏజ్ హోమ్‌లో అభ్యర్థులు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాలుష్య కుంపటిగా డంపింగ్ యార్డ్

దుర్వాసన, పొగతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో స్థానిక కనకాల పేట ఏటిగట్టు మార్గంలో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డులో చెలరేగిన మంటలు నిత్యాగ్నిహోత్రంలా మండుతూ కాలుష్య కుంపటిగా తయారయ్యింది. రహదారిపై నిత్యం ప్రయాణించే వారిపై విషపూరిత వాయువులను వెదజల్లుతోంది. ప్రజారోగ్యాలకు హానికరంగా మారిన వాయు కాలుష్యంపై స్థానికులు, రైతులు చేసిన ఫిర్యాదులపై నియంత్రణ కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తా చెదారం, ఇతర వ్యర్థాలు గుట్టలు, గుట్టలుగా పడి ఉన్నాయి. దీంతో కొంత కాలంగా కాలుతున్న ఈ వ్యర్థాల నుంచి దట్టమైన పొగలు వెలువడుతూ వాయు కాలుష్య ఉత్పత్తి కేంద్రంగా స్థానిక డంపింగ్ యార్డు మారింది.వాస్తవానికి ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలను తడి,పొడి చెత్తగా వేరు చేయడంతోపాటు అందులోని ప్లాస్టిక్,ఇతర వ్యర్థాలను కూడా వేరు చేయాలి.ఇలా వేరు చేసిన తడి చెత్తను కంపోస్ట్ కింద మార్చాలి.కానీ స్థానికంగా ఆ పని జరగడం లేదన్న ఆరోపణలున్నాయి.ఇక్కడి డంప్ యార్డు చెత్తలో రబ్బరు,ప్లాస్టిక్,థర్మకోల్, ఫైబర్ మొదలైన పనికిరాని వస్తువులను వేరు చేయడం లేదంటున్నారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డులో చెత్త కాలుతున్న మంటలను అదుపులోకి తీసుకొని వాయు కాలుష్యం లేకుండా చూడాల్సిన అధికారులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని చేతులు దులిపేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతో డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల గల గ్రామాలే కాకుండా యార్డు పక్కనుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు డంపింగ్ యార్డు కాలిపోవడంతో వెలువడుతున్న దుర్వాసన పొగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. ఈ కాలుష్యం వల్ల పరిసరాల్లో నివసిస్తున్న ప్రజలకు రోగాలు వచ్చి, ఇబ్బందులు ఎదురై, ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఎప్పటికప్పుడు మంటలను అదుపు చేయాలని, నివాసాలు లేని చోటుకి డంపింగ్ యార్డ్‌ను తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్త





డంపింగ్ యార్డ్‌లో చెలరేగిన మంటలు

మహనీయుడు అంబేద్కర్ : మంత్రి వనిత

ప్రజాశక్తి- కడియం

భారతదేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన మహనీయుడు అంబేద్కర్ అని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. రూ.14 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం, అంబేద్కర్ మందిరాన్ని ఎంపీ భరత్‌రామ్, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫిషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, ఆనం ఎలక్ట్రికల్స్ డైరెక్టర్ విజయకుమార్ రెడ్డిలతో కలిసి ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడారు. తాను హోం మంత్రిగా గొప్ప స్థానంలో ఉన్నానంటే అందుకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. దళితుల కోసం చక్కని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఆనం ఎలక్ట్రికల్స్ అధినేత ఆనం జయలక్ష్మి, ప్రేమ కుమార్ రెడ్డి దంపతులను మంత్రి అభినందించారు. ఆనం ఎలక్ట్రికల్స్ డైరెక్టర్ విజయకుమార్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు వై.స్టాలిన్, సర్పంచ్ మార్గాని అమ్మాణి, వైసిపి నాయకులు తాడాల చక్రవర్తి, ఈలి గోపాలం, తిరుమలశెట్టి శ్రీనివాస్, ఆరేటి వెంకటరావు పాల్గొన్నారు.



ఆనం విజయకుమార్ రెడ్డి ని సత్కరిస్తున్న హోం మంత్రి వనిత , తదితరులు

ఇంటి నిర్మాణాల వేగవంతానికి పిలుపు

ప్రజాశక్తి - పెరవలి

ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఆదివారం పెరవలి మండలం ముక్కామలలో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం లబ్ధిదారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందించి లేవుట్లలో స్థలాలను అప్పగించామన్నారు. నిర్మాణాల కోసం నిర్మాణ సమాగ్రి ఇతర ఆర్థిక సాయం అందించామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లను నిర్మించుకోవాలన్నారు. సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతా త్రిమూర్తులు, ఎంపిపి కె.సీతారాంప్రసాద్, వైస్ ఎంపిపి వేండ్ర శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు గండేపల్లి రామకృష్ణ, సొసైటీ చైర్మన్ రేలంగి ఏసు, వైసిపి మండల అధ్యక్షులు వీరమళ్ల సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.



పట్టాలు పంపిణీ చేసిన ఎంఎల్ఎ జి.శ్రీనివాస నాయుడు

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్యచౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నారా చంద్రబాబు 73వ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. కోటిపల్లి బస్టాండ్ వద్ద నున్న ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఈ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ హాజరయ్యారు. తొలుత గోరంట్ల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారికి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. 100 మంది ఆటో కార్మికులకు లుంగీలు, టవల్స్ అందించారు. మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెలుగుబంటి సత్య ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్,రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. క్వారీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవాని, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీడీపీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు సమకూర్చిన సుమారు 250 చీరలను పేదలకు పంపిణీ చేశారు.



ట్రై సైకిళ్లు అందజేస్తున్న రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని వేగేశ్వరపురం కెఎస్ఆర్ జడ్‌పిహెచ్ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 1979వ సంవత్సరంలో పదోతరగతి విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. తాళ్లపూడిలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. 40 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీ సీజ్

ప్రజాశక్తి - గోపాలపురం

ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారంగా మట్టిని తరలిస్తున్న లారీని సీజ్ చేశామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడు గ్రామంలో భీముడు చెరువు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారకంగా టిప్పర్ పై మట్టిని తరలిస్తున్నారని తెలిపారు. శనివారం గోపాలపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా దీన్ని గుర్తించామన్నారు. అనుమతులు లేకపోవడంతో లారీని సీజ్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి, ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



సీజ్‌చేసిన లారీ

నేడు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

ప్రజాశక్తి - పెరవలి

స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించనున్నామని ఎంపిపి కె.సీతారాంప్రసాద్, ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పనితీరు ఆధారంగా ఇచ్చే మండల స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారం-2023కి మండలంలో 9 పంచాయతీలు ఎంపికయ్యాయని అన్నారు. ఎంపికైన అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కాకరపర్రు, కానూరు, తీపర్రు, ఊసులుమర్రు, కొత్తపల్లి అగ్రహారం, కాపవరం, నడుపల్లి పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు ఈ అవార్డులు అందిస్తామని అన్నారు. సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.



పరీక్షకు హాజరైన విద్యార్థులు

ప్రశాంతంగా గురుకులం ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన ప్రవేవ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ప్రిన్సిపల్ తాళ్లూరి ఉమాదేవి తెలిపారు. జిల్లాలో 5 గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఈ పరీక్షలు జరిగాయన్నారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 341 మందికి 300 మంది, ఇంటర్‌లో ప్రవేశాలకు 347 మందికి 320 మంది పరీక్ష రాశారని తెలిపారు.